క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో కార్యకర్తలకు గుర్తింపు

కాచిగూడ: బీఆర్‌ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలకు కొదవలేదని, పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బీఆర్‌ఎస్ నేత కాలేరు శ్రీనివాస్‌రావు జన్మదినం సందర్భంగా సోమవారం కాచిగూడ, నెహ్రూనగర్‌లో జరిగిన కార్యక్రమంలో మొక్కలను నాటారు. ఆయనను ఎమ్మెల్యే అభినందించి సత్కరించారు. కార్పొరేటర్లు విజయ్‌కుమార్, పద్మ, బీఆర్‌ఎస్ నేతలు ఎడ్ల నరేందర్‌రెడ్డి, రాజు తదితరులున్నారు.

బ్రాహ్మణ సేవా సంస్థ నూతన కార్యవర్గం



నల్లకుంట: బ్రాహ్మణ సేవా సంస్థ (బీఎస్‌ఎస్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం న్యూ నల్లకుంటలోని బ్రాహ్మణ హాస్టల్ లైబ్రరీ హాల్‌లో జరిగిన సమావేశంలో బీఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె. సురేష్ చందర్‌రావు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. బీఎస్‌ఎస్ నూతన అధ్యక్షుడు రాజ్ మోహన్, ప్రధాన కార్యదర్శి అమిత్ దేశ్‌పాండే, కోశాధికారి అమర్నాథ్, మాజీ అధ్యక్షుడు కె. బల్వంత్‌రావు, రుక్మిణి, సౌజన్య దేశ్‌పాండే, సురేష్, సీహెచ్. మురళీకృష్ణ పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి

కాచిగూడ: మహిళా రిజర్వేషన్ అమలులో జాప్యం చేస్తే మహిళా ఐక్య ప్రతిఘటన తప్పదని జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం నారాయణగూడ గాంధీకుటీర్‌లో గాంధీ విగ్రహం వద్ద మహిళలు 'డిమాండ్ డే'ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్, జనగణన పేరుతో కేంద్రం జాప్యం చేయడం పలు అనుమానాలకు దారితీస్తోందన్నారు. తెలంగాణ గ్రామిక ఫోరం కన్వీనర్ ప్రేమ్‌పావని, ఎస్.ఛాయాదేవి, నళిని, షహనా అంజుమ్ తదితరులున్నారు.

బీజేపీలోకి పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

ముషీరాబాద్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం గాంధీనగర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సురేష్ కుమారుడు శశాంక్, పలువురు నాయకులతో కలిసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి డాక్టర్ కె.లక్ష్మణ్ పార్టీ కండువాలు కప్పి సభ్యత్వం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు, బీజేపీ నాయకులు చింటు, ఆదిత్య, రోహన్, శివ తదితరులున్నారు.

అవార్డు ప్రదానం



అవార్డును అందజేస్తున్న డాక్టర్ నీల శ్రీధర్

కాచిగూడ: వాసవి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ సింగర్ బేబి తాత లక్ష్మికి కాచిగూడ వైశ్య హాస్టల్ ఆడిటోరియంలో వాసవి అవార్డును అంతర్జాతీయ వైశ్య సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లలను చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. తాత లక్ష్మిని ఈ సందర్భంగా అభినందించి ఘనంగా సత్కరించారు. మాతా వాకర్స్ క్లబ్ నల్లకుంట అధ్యక్షుడు లింగా ప్రకాష్, కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

ఫీవర్‌లో స్వచ్ఛ భారత్

నల్లకుంట: గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎంహెచ్‌ఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్ ఆధ్వర్యంలో నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్‌ను నిర్వహించారు. ఆసుపత్రి సీఎస్ ఆర్‌ఎంఓ డాక్టర్ జయలక్ష్మి, టీఎంహెచ్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్‌తో కలిసి ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగింపజేశారు. ఆసుపత్రి శాఖ అధ్యక్షురాలు కె. లావణ్య, పద్మ జరెడ్డి, నజ్మా తదితరులున్నారు.

బాపూబాటలో కలిసి నడుద్దాం !

అంబర్‌పేట్/ముషీరాబాద్ జోన్ పరిధిలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పలువురు ప్రజా ప్రతినిధులు హాజరై జాతిపిత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. అహింస, శాంతి, ధర్మం, సేవ, త్యాగనిరతి అనే బాపూజీ సిద్ధాంతాలను అందరం అనుసరిద్దామన్నారు.
– అంబర్‌పేట్/ ముషీరాబాద్ జోన్ బృందం



గాంధీనగర్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్



అంబర్‌పేట్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



తిలక్‌నగర్‌లో నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్



బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు



నివాళులర్పిస్తున్న రాజశేఖర్ గుప్తా, డాక్టర్ నీలా శ్రీధర్



పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అభిషేక్ కెన్నెడీ



నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్



అంబర్‌పేట్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ వీహెచ్, కాంగ్రెస్ నేతలు



నివాళులర్పిస్తున్న నగేష్‌ముదిరాజ్



టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

నల్లకుంట: జనాబా ప్రకారం చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షుడు కేపీ.మురళీకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లకుంటలో తెలంగాణ బీసీ జాగృతి 8వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఫీవర్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కేంద్రం ప్రకటించిన మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ ఫెడరేషన్‌కు పాలక మండలిని నియమించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. బీసీ జాగృతి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఉపాధ్యక్షుడు అచ్చిని రమేష్, కార్యదర్శి యాదగిరి,



ఫీవర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మహేష్, నరేందర్, అంబర్‌పేట రజక సంఘం అధ్యక్షుడు మాచర్ల అర్జున్, దిలీప్‌కుమార్, రామ్‌జగదీష్‌ముదిరాజ్, ప్రసాద్, శ్రీకాంత్, సురేష్‌ముదిరాజ్, సంతోష్, సత్తయ్య, జై శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రజా ప్రతినిధులకు పెన్షన్ అమలు చేయాలి



దీక్షలో మాట్లాడుతున్న మేడి శంకర్

ముషీరాబాద్: రాష్ట్రంలోని స్థానిక సంస్థల మాజీ ప్రతినిధులకు పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలు పరిష్కరించాలని ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ప్రజాప్రతినిధులకు హెల్త్ కార్డులు, ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఐదేళ్లు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా గ్రామంలో సేవలందించిన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లలో తొలి ప్రాధాన్యత అందించి, ఖాళీ ఇంటి స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధుల రాష్ట్ర కార్యాలయానికి హైదరాబాద్‌లో భవన నిర్మాణ స్థలంతో పాటు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహ్మద్ అబ్దుల్ రహీం, రాజు, కుమ్మరి అంజయ్య, వెంకట్‌రెడ్డి, మాచర్ల పుల్లయ్య స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతిధులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నల్లకుంట: మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా బస్తీలు, కాలనీలలో ఉన్న కమ్యూనిటీహాళ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లు వివరించారు. సోమవారం నల్లకుంట న్యూ ఇందిరానగర్‌లో ఉదయ్ కో– ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ కమ్యూనిటీహాల్‌లో రూ.13 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి, సుందరీకరణ పనులకు స్థానిక కార్పొరేటర్ అమృతతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాళ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో సుందరీకరణ పనులు చేపడుతున్నామన్నారు. దశలవారీగా నియోజకవర్గంలోని అన్ని కమ్యూనిటీ హాళ్లలో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడతామన్నారు. న్యూ ఇందిరానగర్ ఉదయ్ కో–ఆపరేటివ్ సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీహాల్‌లో సొంత ఖర్చులతో బోర్‌వెల్ వేయించానని వివరించారు.



కమ్యూనిటీహాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

కాలనీ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే చిట్‌చాట్..

కమ్యూనిటీహాల్ ప్రహరీని ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలని స్థానికులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఖర్చులను కూడా తానే భరిస్తానని ఎమ్మెల్యే అధికారులతో చెప్పారు.

పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చొరవ..

అంబర్‌పేట్: నియోజకవర్గంలో పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బాగ్ అంబర్‌పేట సోమాసుందర్‌నగర్‌లో ఉన్న పార్కును రూ.55 లక్షల వ్యయంతో సుందరీకరించారు. ఆదివారం రాత్రి స్థానిక కార్పొరేటర్ పద్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. పార్క్‌లో వివిధ ఆకారాల్లో ఉన్న బల్లలు, వాటర్ ఫౌంటెన్, పచ్చదనంతో ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. కాలనీవాసులు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఈ నెల 9న ఇందిరాపార్కు వద్ద వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.అడవయ్య పిలుపునిచ్చారు. సోమవారం చిక్కడపల్లిలోని జాతీయ వేదిక కార్యాలయంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. దివ్యాంగులకు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని, తీవ్ర వైకల్యం కలిగిన వారికి రూ.25 వేల ప్రత్యేక అలవెన్స్ చెల్లించాలని, పెన్షన్ రూ.10 వేలకు పెంచాలన్నారు. ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు ఎదుర్కొంటున్న 39 సమస్యలపై వికలాంగుల డిక్లరేషన్ ప్రకటించాలని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. జాతీయ వేదిక అధ్యక్షులు కె.వెంకటేష్, కోశాధికారి ఆర్.వెంకటేష్, ఉపాధ్యక్షులు రాజు, స్వామి, కాశప్ప, బాలేశ్వర్, రంగారెడ్డి, ప్రకాష్, భుజంగరెడ్డి తదితరులున్నారు.

లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళి



కాచిగూడలో నివాళులర్పిస్తున్న లక్ష్మణ్ రావు

కాచిగూడ: భజరంగ్ సేన ఆధ్వర్యంలో దివంగత భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహం వద్ద భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఆర్.లక్ష్మణ్‌రావు శాస్త్రీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజని శ్రీరామోజు, సూర్యశుక్లా, అభినయ్ తివారి, నరేష్, సునిల్ అగర్వాల్, ప్రాచిజైన్, సాయిక్రిష్ణ, రామక్రిష్ణ, తదితరులున్నారు.

రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మన భారత రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో కేవీపీఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీ విధానాలతో సామాజిక న్యాయం సమాధి అవుతుందని ఆరోపించారు. కులవివక్ష అంటరానితనంపై వేలాది గ్రామాల్లో సర్వే నిర్వహించి దశలవారీగా పోరాటాలు చేయడం వల్లే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సాధించుకున్నామన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డీవైఎఫ్‌ఐ అధ్యక్షులు కోట రమేష్, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి నాగరాజు, కేవీపీఎస్ నగర అధ్యక్షుడు ఎం.దశరథ్ తదితరులున్నారు.

దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు

ముషీరాబాద్: అనేక ఏళ్లుగా వెనుకబడి నిరాదరణకు గురైన దళితుల జీవితాల్లో దళితబంధు పథకం వెలుగులు నింపుతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని 6 డివిజన్‌లలో డ్రైనేజీలలో ఉన్న పూడికను వెలికితీసిన తర్వాత ఆ మట్టిని తొలగించేందుకు సిల్ట్ కార్టింగ్ ఆరు వెహికిల్స్‌ను గాంధీనగర్‌లోని ఘంటసాల ప్లేగ్రౌండ్‌లో దళితబంధు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ప్రతినెల రూ.1.20 లక్షలను ప్రతి వాహనానికి అందిస్తుందన్నారు. స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా ఈ వినూత్న పథకాన్ని జలమండలి ఎండీ దానకిషోర్ ప్రవేశపెట్టారన్నారు. ఈ అవకాశాన్ని దళిత బంధు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్, నర్సింగ్‌ప్రసాద్, వల్లాల శ్యామ్, ఆర్.మోజెస్, రాకేష్, నవీన్, ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా తదితరులున్నారు.



సిల్ట్ కార్టింగ్ వెహికిల్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

దళితుల అభ్యున్నతికి కృషి ..

అంబర్‌పేట: దళితబంధు పథకం దళితుల అభ్యున్నతికి చేయూతనిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. దళితబంధు పథకం కింద అంబర్‌పేటకు చెందిన వారికి సీవరేజ్ లైన్ శుభ్రం చేసే వాహనం మంజూరైంది. ఈ వాహనాన్ని సోమవారం నెక్లెస్ రోడ్డులో ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులు, బీఆర్‌ఎస్ నాయకులు గెల్వయ్య తదితరులున్నారు.

మూడో విడత డబుల్‌బెడ్రూం ఇళ్ల పంపిణీ

అంబర్‌పేట్: డబుల్‌బెడ్రూం ఇళ్లను 120 మంది లబ్ధిదారులకు అధికారులు పంపిణీ చేశారు. సోమవారం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు ఆర్టీసీ బస్సుల్లో వారిని ఇళ్ల వద్దకు తీసుకెళ్లారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్–16 డీఎంసీ మారుతీ దివాకర్, తహశీల్దార్ బిక్షపతి, యూసీడీ అధికారి రజిత, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీరాములు ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, చంద్రమోహన్ తదితరులున్నారు.

ఈ నెల 5న 1593 మంది లబ్ధిదారులకు ..

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలో 1593 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లను ఈనెల 5 న పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. డబుల్ బెడ్రూం లబ్ధిదారులు 5వ తేదీ ఉదయం 7 గంటలకు ఇందిరాపార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకోవాలని అక్కడి నుంచి సుమారు 60 బస్సుల్లో తూమ్‌కుంట, మురహరిపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల వద్దకు చేరుకోవాలని సూచించారు.

'రాష్ట్రంలో బీజేపీదే అధికారం'

కాచిగూడ: ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ చుగ్ ధీమా వ్యక్తం చేశారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ అధికారం దిశగా ముందుకు సాగుతుంటే కొన్ని పార్టీలు చూసి ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. బూత్ స్థాయి నుంచి బీజేపీ పటిష్టంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీజేపీ



మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్

నేత ఎస్.గౌతంరావు, పార్టీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, మర్రి శశిధర్ రెడ్డి, కృష్ణయాదవ్, శ్యామ్‌సుందర్‌గౌడ్, వాసుదేవరావు, అంజన్‌కుమార్, నాగూరావు నామాజీ, బండా కార్తీకరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దీపక్ రెడ్డి, కృష్ణాగౌడ్, నందకిషోర్‌యాదవ్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, వనం రమేష్, కేశబోయిన శ్రీధర్ తదితరులున్నారు.

ఓబీసీల సమస్యలపై ప్రధాని స్పందించకపోవడం సరికాదు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహబూబ్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఓబీసీల సమస్యలపై స్పందించకపోవడం సరికాదని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేశ్వర్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సమావేశంలో రాజేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ.. బీసీల సమస్యలను పరిష్కరించడంలో మోదీ తీవ్రంగా విఫలమయ్యారని విమర్శించారు. పార్లమెంట్‌లో బీసీల బిల్లు, కులగణన, ఓబీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయకపోవడంపై తాము నిరసన తెలుపుతున్నామన్నారు. వీటని చేపట్టకపోతే వచ్చే ఎన్నికల్లో బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రవిచారి, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, పూసల సత్యనారాయణ, భాస్కర్‌యాదవ్, బిక్షపతి, నాగరాజు, రామేశ్వర్, రాహుల్ తదితరులున్నారు.

రక్తదాన శిబిరం

కాచిగూడ: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు పిలుపునిచ్చారు. బీజేవైఎం అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ కాంచనపల్లి సునిల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా 15 రోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో బీజేవైఎం కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం సుల్తాన్‌బజార్ ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్‌కు రక్తాన్ని అందించారు. కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత, ఎస్ఎస్ రెడ్డి, సంతోష్, శ్యామ్‌రాజ్, రవీందర్, కృష్ణాగౌడ్, అజయ్, కేశబోయిన శ్రీదర్, ఎం.బీ.కిషోర్ కుమార్, కేసరి నర్సింగ్‌యాదవ్, వనం రమేష్, క్రాంతి తదితరులున్నారు.



రక్తదాన శిబిరంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు

సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి



మెడికల్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్

కాచిగూడ: మానవతాదృక్పథంతో సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డి.రవీందర్ అన్నారు. సోమవారం కాచిగూడలోని కర్ణాటక శిక్షణ సమితి నృపతుంగ కళాశాలలో 'ది కాస్మోపాలిటన్ ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్' ఆధ్వర్యంలో క్రిష్ణమూర్తి మెమోరియల్ మెడికల్ సెంటర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిస్వార్థ సేవలు అందించడంలోనే నిజమైన సంతోషం ఉంటుందన్నారు. విద్యార్థులు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కర్ణాటక శిక్షణ సమితి అధ్యక్షుడు సుదీంద్ర కులకర్ణి, శ్రీకాంత్‌రావు, హరిసర్వోత్తం, రాఘవేంద్ర దేశాయ్, కృష్ణారావు పురోహిత్, అనిల్‌కుమార్, రామారావు, డాక్టర్ యాదగిరిరావు, వివేక్, ప్రహల్లాద్ జోషి, డాక్టర్ వాసుదేవరావు, గోపాలకృష్ణ, రమణ్ అంబాజీ చుట్కే, భాస్కర్, ప్రమీల తదితరులున్నారు.

దళితబంధుతో మాలలకు అన్యాయం

ముషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న దళితబంధు పథకంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జనాభా దామాషా ప్రకారం మాలలకు దళిత బంధు, డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలలో సమాన వాటా కేటాయించాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి మాలలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో న్యాయం చేయకపోతే ఈ నెల 6న లోయర్ ట్యాంక్‌బండ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ భవన్‌లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు రాంచందర్ మాట్లాడారు. దళిత బంధు పథకంలో 180 మినీ జెట్టింగ్ వాహనాలను అందజేస్తే అందులో కేవలం మాలసామాజిక వర్గానికి చెందిన 6 వ్యక్తులే ఉండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాలలకు జనాభా దమాషా ప్రకారం సంక్షేమ పథకాలలో వాటా కేటాయించాలన్నారు. చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, చీఫ్ కో– ఆర్డినేటర్ భాస్కర్, కన్వీనర్ నల్లాల కనకరాజు, నేతలు శివరాజు, మాణిక్యం, వర్కింగ్ చైర్మన్ తాళ్లపల్లి రవి, వినోద్‌కుమార్, కో– చైర్మన్ గద్దం సత్యనారాయణ, కో– కన్వీనర్ మద్దెల ప్రభాకర్, వైస్ చైర్మన్ అనిల్, నాను, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఉత్తమ్ సుమన్, వర్కింగ్ చైర్మన్ సత్యనారాయణ, నర్సింగ్ తదితరులున్నారు.